# కార్మికుల జీవితాలింతే!

అకస్మాత్‌గా మిక్సర్ ఆగిపోయింది!

పోకర్లు వదిలేసి కూలీలు, గంపలుపారేసి స్త్రీలూ, అర్థంలేని మొహాలతో మేస్త్రీలూ, మిక్సర్ వైపు పరుగెత్తారు.

మిక్సరుదగ్గరుండే ఇద్దరు కూలీలు డ్రైవర్‌ని ఎత్తుకుని జీప్‌వైపు వెళ్ళసాగారు. వాళ్ళని ముసురుకొని తక్కినకూలీలూ! నాకు పరిస్థితి అర్థంకాలేదు. ఏదో దుస్సంఘటన జరిగిందని మాత్రం అనుకున్నాను.

ఒక మేస్త్రిని 'ఏమిటని' అడిగాను. "ఏమో" అన్నాడు.

మరోకూలీని అడిగాను. "గోవింద్ చెయ్యి మిక్సరులోపడి నలిగింది, బాగా దెబ్బతగిలింది అన్నాడు.

"ఎక్కడికి తీసుకుపోతున్నారు?"

"ఆసుపత్రికి"

ఇంతట్లోకి ఒకకూలీద్వారా వార్తవిన్న కూలికి సూపర్‌వైజరూ పరుగెత్తుకు వచ్చారు.

జీప్ వెళ్ళడంతో అందరూ పనిలోచేరారు మళ్లా. నాకుమాత్రం మనసు అశాంతితో నిండింది. మిక్సరు దగ్గరకువెళ్ళి చూస్తే చుట్టూ రక్తందారలు కనపడ్డాయి.

మళ్ళా మామూలుపని సాగుతోంది. కొంతమంది కూలీలు రాళ్లు, ఇసుక, సిమెంట్ నింపుతున్నారు. ఇంకోడు మిక్సర్‌లో నీళ్లు పోస్తున్నాడు. తర్వాత కొత్తగా డ్రైవరు చోటులోకి వచ్చినతను లోడ్ తీసుకుంటున్నాడు. మరి ఒకటిన్నర నిమిషాల తర్వాత కాంక్రీట్‌ని కింద పోస్తున్నాడు. కూలీలు వాటిని గంపల్లోకి ఎత్తుతున్నారు. ఆడకూలీలు వాటిని తీసుకువెళ్ళి, కాంక్రీట్‌వేసే స్థలంలో అందిస్తున్నారు.

మేస్త్రీలూ, సూపర్‌వైజర్లూ అందరూ పర్యవేక్షణ చేస్తున్నారు. నాకు అంతా ఒకనిమిషంలో అంతవరకూ నాపనితో మునిగివున్నా నాకు స్వాప్నిక చిత్రంగా కనిపించసాగింది.

కూలీలు తమపొట్టలు నింపుకోడం కోసం, కంట్రాక్టరుల లాభాలకోసం, భావిభారత

దేశ అభ్యుదయం కోసం. తుంగభద్రానది ఆనకట్ట కాలవలకి అడ్డంగా వచ్చి హగరీ నదిమీద కట్టే అక్విడెత్ నిర్మాణం ద్వారా దేశోద్ధారణ కోసం, మండుటెండలో బదులు చెప్పనిఉత్సాహంతో పనిచేస్తున్నారు.

"ప్రమాదపరిస్థితి లేదుగా. ఒకవేళ అదేజరిగితే మీరు ప్రతిఫలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని అడిగారు డాక్టరు" అన్నాడు మాలిక్ తిరిగి వచ్చి.

ఆమాటతో వాస్తవిక ప్రపంచంలోపడి. మళ్లీ కాంక్రీట్ పరీక్షకోసం. వర్కుక్యూచీ తియ్యడంకోసం, నాపనిలో మునిగాను.

వరుసగా ఎనిమిదిగంటలు పని చేశాను. సూర్యుడు బాగా పడమటికి దిగాక ఇంటికి బయలుదేరాం.

ఇంటికివచ్చానన్న మాటేగాని మధ్యాహ్నం సంఘటనలతర్వాత మనస్సు బాగాలేదు. ఒకసారి హాస్పిటల్‌కి వెళ్ళి అతన్ని చూడాలనిపించింది. కాని ధైర్యం కలగలేదు- మధ్యాహ్నం రక్తం చూసినప్పుడు కలిగిన వికారం ఇంకాపోలేదు. అదేమి మనస్తత్వమో గాని రక్తం చూసినప్పుడు నాకు వికారంభరం కలుగుతాయి.

రాత్రి అన్నం సహించలేదు. నిద్దరకూడా కలతగా అయింది.

కొన్నాళ్లు పోయినాక కొంతమంది స్నేహితులతో తిరిగి భారతదేశంలోని అన్ని లిక్విడెట్టుల కంటె పెద్దదైన హిగిరి లిక్విడెట్ చూడ్డంకోసం బయలుదేరి వచ్చాం.

అక్కడ మేం పనిచేసిన పూర్వపు కాంప్ చిహ్నాలు మెంట్రికెట్ ఆపిన స్థలం, లేబరేటరీ, వర్కుషాప్ వున్నచోట్లు అన్నీ చూపించాను.

"ఇక్కడ ఇన్నిచెట్లు వున్నాయంటే ఈవేళ, అవిమాయించ నీరుయొక్క పట్టుదల అన్నమాట. అంతకుముందు ఇక్కడ నిలుచుందుకు నీడకూడ వుండేదికాదు" అన్నాను.

తర్వాత గట్టుమీదనించి అక్విడెట్ మీదకి వెళ్లి తిరిగివచ్చాం. కింద హగరీనది, దానిమీద తుంగభద్ర కాలవ, పైనరోడ్డు, రోడ్డుమీద మేము దూరంగా ఒకమూల హగరి రైలుస్టేషన్ దగ్గరి బ్రిడ్జి, మరోమూల సిరివరం కొండలూ, ఒకవైపె ప్రొసాఫిస్ జూలిఫోరు చెట్టుల్లోకి మీయిదువ్వే కాలవ, అంతా చాలా అందంగా కనిపించింది - నామిత్రులు చాలా సంతోషించారు.

ఒకతను "పెద్ద అక్విడెట్ అన్నాడు" అయిదు నిమిషాల్లో చూశామే" అన్నాడు.

నామనస్సు చివిక్కుమంది. నీకిరుమీద దీన్ని చూడ్డానికి వచ్చినట్టులేదు. మొత్తం ఏభైఏడు స్థంభాలూ, పైన నలభై అడుగులు పొడుగూ, ఇరవైనాలుగు అడుగులు వెడల్పూకల ఏభైఎనిమిది ట్రఫ్సూ, దానికిపైన పధ్నాలుగు అడుగుల రోడ్డు నిర్మించడానికి అయినకాలం, కార్మిక శ్రమా. మేధావంతుల మనో పరిశ్రమా, నువ్వు విలువకట్టలేక పోతున్నావన్న మాట" అన్నాను.

కార్మికక్రమ అన్నప్పుడు మనస్సులో ఏదో సంఘటన గుర్తుకొచ్చింది. కాని ఎంతకీ వివరాలు జ్ఞాపకం రాలేదు.

తిరిగివస్తుంటే కాలవ గట్టుమీద కొంచం ముసలితనం వచ్చిన మనిషివచ్చి "ఆదాబ్ సాబ్" అన్నాడు చినిగిపోయిన బట్టలతో మాసిన గెడ్డంతో:

ఎవరో గుర్తుకు రాలేదు "ఎవరు నువ్వు" అన్నాను.

"గోవింద్" అన్నాడు.

గోవిందా! అవును! అతనికే దెబ్బ తగిలింది ఇక్కడి పని జరిగేటప్పుడు. అడుగో ఎడం చేత్తోనే సలాం చేస్తున్నాడు. కుడిచెయ్యి బాగుపడలేదా? పడలేదు గావును? అయితే అతనిచని ఏమంటుంది? ఆకంపెనీ వెళ్ళినా ఇక్కడ ఎందుకున్నాడు. వాళ్లు ప్రతిఫలం ఇచ్చారా? లేదా? ఎన్నో ఆలోచనలు ఒక్కసారి వచ్చాయి!

వివరాలు అడుగుదామను కున్నాను.

గడియారం అలారం వినపడింది. ఏడున్నర! ఎనిమిదిదాటితే కాంక్రీట్‌కి పోవాలి– తెల్లవారుజాము కల కళ్లకి కట్టినట్టుంది.

ప్రతిరోజు అతన్ని గురించి ఆతృతగా అడిగేవాణ్ణి.

మళ్లీ ఒకరోజు మిక్సర్ దగ్గర కనపడ్డాడు.

'ఆదాబ్ సాబ్'

"చెయ్యి ఎట్లా ఆడింది" అని అడిగాను వచ్చీరాని ఉరుదులో

"ఎడమచెయ్యి దెబ్బ తింది. ఇంకోనెలలో బాగవుతుంది. కుడిచెయ్యి కాకపోవటం అదృష్టం" అన్నాడు.

నామనస్సులో ఆరోజు కలిగిన అశాంతి పోయింది;

ఆవేళటి కలమాత్రం నిజంగా ప్రమాదం జరిగినప్పుడు "కార్మికుల జీవితా లింతే!" అని జ్ఞాపకం చేస్తుంటుంది.

*11.06.1950–ఆనందవాణి వారపత్రిక*